## నవనీత గౌడ్ కు కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
నిజామాబాద్
సోమవారం 27 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి





రెంజల్, జనవరి 26(ప్రజాజ్యోతి ): రెంజల్ మండలంలోని పేపర్ మిల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా,ఆత్మీయ భరోసా రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలలో అర్హులైన లబ్దిదారులకు ఆదివారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంజూరు పత్రాలను అందజేశారు.ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంఅని అందులో బాగంగానే నేడు నాలుగు పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని అన్నారు.గత ప్రభుత్వం పది ఏళ్లు అధికారంలో వుండి బోధన్ నియోజక వర్గాన్ని పట్టించుకోలేదని,అభివృద్దిని గాలి కొదిలేశారని ఆయన విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలొ నిరుపేదలకు ఇండ్ల మంజూరులో,రేషన్ కార్డుల మంజూరులో తీవ్ర నిర్లక్ష్యం జరిగిందని అందుకే తమ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా,వంటి కార్యక్రమాలు అమలు చేయడానికి లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఒకవేళ అర్హుల జాబితాలో పేరు రానివారు ఎవరు అధైర్య పడవద్దు అని మళ్లీ అప్లై చేసుకున్నట్లయితే ప్రభుత్వ అధికారులు నిర్ధారణ చేసి అర్హులైనటువంటి వారికి తప్పకుండా సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎవ్వరికి వ్యతిరేకం కాదని ,కావున కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, గడుగు గంగాధర్ ఎంపీడీవో వెంకటెష్ జాదవ్, ఎమ్మార్వో శ్రావణ్ కుమార్,సూపర్డెంట్ ఎంపీడీవో శ్రీనివాస్,ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, మండల నాయకులు, జావీద్ ఉద్దీన్, సాయి రెడ్డి, సురేందర్ గౌడ్, ధనుంజయ్, సాయిబాబా గౌడ్, హాజీ ఖాన్, ఉబేద్, అఫ్జల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



## - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్
## - ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా







# రాష్ట్రంలో తుగ్లక్ పాలన కొనసాగుతుంది

## – బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ తుగ్లక్ పాలన కొనసాగుతుందని బీఆర్ఎస్ జీవన్ రెడ్డి ఆరోపించారు. ప్రజలను వంచించడం,మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ నైజం గా మారిందన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రోజు నాలుగు పథకాలను ప్రారంభిస్తామని చెప్పి మాట తప్పిన కాంగ్రెస్ కు ప్రజలు నిలదీయాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# నవనీత గౌడ్ కు కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం





**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. కాకతీయ హైస్కూల్, విశ్వ వికాస్, ఆర్.బీ.వీ.ఆర్.ఆర్, అభ్యాస స్కూల్, విజయ్ హైస్కూల్ తదితర పాఠశాలలకు చెందిన బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని, జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా నృత్య ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులకు గురువుగా నిలిచిన తాళ్లపల్లి నవనీత గౌడ్ ను మరియు చిన్నారులను కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమోంటోలు, ప్రశంసా పత్రాలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు.

## రిపబ్లిక్ డే సందర్భంగా పాఠశాలకు విరాళం అందజేసిన గ్రామస్తులు

**రెంజల్, జనవరి 26(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపుర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలకు రిపబ్లిక్ డే సందర్భంగా గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ జావిదోద్దిన్ 5000వేలు, లచ్చావార్ నితిన్ 5000వేలు,మహేష్ 5000వేలు, కంఠం గంగారాం 3000వేలు, నగేష్ 3000వేలు, రామన్న 2000వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల బృందం వారికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని తల్లిదండ్రులు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఏకార్ పాషా, గ్రామ పెద్దలు పాఠశాల సిబ్బంది రవికుమార్, శ్రీనివాస్ రెడ్డి, గంగారం, పరశురాం, గంగారం, పద్మలత, జ్యోతి, సంధ్య, విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేసిన మాజీ సర్పంచ్ ఏకార్ పాషా





**రెంజల్, జనవరి 26(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలకు రిపబ్లిక్ డే సందర్భంగా 16 వేల విలువ గల సౌండ్ సిస్టం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రిపబ్లిక్ డే సందర్భంగా పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేయడం జరిగిందన్నారు. అనంతరం పిల్లలకు బహుమతులను పంపిణీ చేసి, పిల్లలు సెల్ఫోన్లకు దూరంగా ఉండే విధంగా చూడాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఎందుకంటే సెల్ ఫోన్ల ద్వారానే పిల్లలు చెడు వ్యసనాలకు గురవుతున్నారని ఆయన తెలియజేస్తు పాఠశాలకు ఎలాంటి అవసరాలు ఉన్న తమకు తోచిన సాయం ఎల్లవేళలా చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఆయనకు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జావిదోద్దిన్, నితిన్,కంఠం గంగారాం, నగేష్, కుర్మా సాయిలు, గోపి కృష్ణ, రామాన్న, మరియు పాఠశాల బృందం,, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ సొసైటీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### – స్నేహ సొసైటీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సొసైటీ అధ్యక్షులు





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామబాద్ నగరంలోని మారుతినగర్ లో స్నేహా సోసైటి ఫర్ రూరల్ రీకన్ స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వివిధ ప్రాజెక్టులలో జాతీయ పతకాన్ని ఎగరవేసి గణతంత్ర దినిత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వీక్లీ బజార్లో గల ఎయిడ్స్ నివారణ కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టిఐప్రాజెక్టు డైరెక్టర్ యస్. సిద్దయ్య,ప్రాజెక్టు మేనెజర్ బాలారాజ్,సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన మహిళ సెక్స్ వర్కర్లకు బహుమతులు అందజేశారు. అనంతరం ప్రభుత్వ జనరల్,ఆసుపత్రి ప్రాంగణంలో గల సఖీ కేంద్రంలో జాతీయ పతకాన్ని ఎగురవేశారు. అనంతరం గౌతంనగర్ లోని అంధుల ప్రత్యేకకి పాఠశాలలో జాతీయ పతకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి మిఠాయిలు పంచారు. అనంతరం గిరిరాజ్ కాలజీ ఎదురుగా ఉన్న జిల్లా అంధుల వనరుల కేంద్రంలో జాతీయ పలుకాన్ని ఎగురవేశారు. ఈ కార్య క్రమములో అంధవిద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ సోసైటి కాలమునిని (క్యాలెండర్) 2025 సొసైటీ అధ్యక్షుడు డా. మహిపాల్,కార్యదర్శి యస్. సిద్దయ్య,కార్యవర్గ సభ్యులు దయానంద్, సుధాకర్,రమణరెడ్డి,ప్రిన్సిపాల్ జ్యోతి,వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి,లోకల్ ప్రాజెక్టు కమిటి చైరన్ బాబాగౌడ్,వైస్ చైర్మన్ జగదాంబ రావ్, జీవన్ రావ్, అర్కిటెక్ట్ ప్రకాశ్ రావ్,క్రిష్టి రావ్ విడుదల చేశారు. అనంతరం దివ్యాంగ విద్యార్తులు సాంస్కృతిక కార్యక్రమాలు, యోగాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమములో స్నేహా సొసైటి అంధుల పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది, మానసిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తి తో ముందుకు సాగాలి

### - "బార్"లో బహుమతుల ప్రధానం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** లిభారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణంలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ అనేక మందికి మహనీయుల త్యాగాలతో భారత దేశ స్వతంత్రం సాధించిందని వారి త్యాగాలు ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ అవతరించిందని రాజ్యాంగ ప్ స్ఫూర్తితో దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు గణతంత్ర వారసత్వాన్ని కొనసాగించాలని అన్నారు గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల విజేతలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అతిథిగా జిల్లాకోర్టు ప్రాంగణంలోని పిపి గంగారెడ్డి మెమోరియల్ హాల్ లో బహుమతులు ప్రధానం చేసినట్లు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ తెలిపారు. క్రీడలలో గణతంత్ర స్ఫూర్తిని నింపి వివిధ రకాల క్రీడలను నిర్వహించినట్లు తెలియజేశారు. జిల్లాజడ్జి సునీత మాట్లాడుతూ ఆటలు అందరిని ఆలరించాయని అన్నారు. బహుమతులు మరింత క్రీడల పురోగతికి పురికొల్పాలని ఆమె ఆకాంక్షించారు. న్యాయమూర్తులకు,న్యాయవాదులకు,పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ కు,న్యాయసిబ్బందికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు జిల్లాజడ్జిలు కనకదుర్గ,శ్రీనివాస్, ఆశాలత, సీనియర్ సివిల్ జడ్జిలు పద్మావతి, శ్రీకాంత్ బాబు జూనియర్ సివిల్ జడ్జిలు ఖుష్బు ఉపాధ్యాయ్, గోపికృష్ణ, చైతన్య, హరి కుమార్,శ్రీనివాసరావు, బార్ ఉపాధ్యక్షుడు రాజు,ప్రధాన కార్యదర్శి వసంత్ రావు,కార్యదర్శి దొన్పల్ సురేష్,కోశాధికారి దీపక్ తదితరులు పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవం భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుంది



- ప్రెస్ క్లబ్ లో ఘనంగా 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు.
- పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన
- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతడుపుల రామకృష్ణ





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** గణతంత్ర దినోత్సవం మనకు భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుందని,రాజ్యాంగానికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని, రాజ్యాంగం ద్వారానే హక్కులు విధులు ఈనాడు ప్రతి ఒక్కరం పొందుతున్నామని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతడుపుల రామ కృష్ణ, ప్రధాన కార్యదర్శి బైరీ శేఖర్ అన్నారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతడుపుల రామ కృష్ణ, ప్రధాన కార్యదర్శి బైర శేఖర్ లు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం తో పాటు స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఎందరో త్యాగదనుల వల్ల స్వాతంత్ర్యం సిద్ధిస్తే, జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని అప్పటి నుంచి ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ మన హక్కులు పొందుతున్నామన్నారు. భారతదేశం విభిన్న సంస్కృతులు, భాషలు, మతాలు ఉన్న శాంతియుతంగా కలసి మెలసి ఉంటున్నామని, గణతంత్ర దినోత్సవం మనకు భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుందన్నారు. ప్రతి పౌరుడు సామరస్యంతో జీవించడానికి మన రాజ్యాంగం పునాది వేసిందన్నారు. ఈ రోజు మనం ఈ చారిత్రాత్మక రోజున భారతీయులమైన మనమందరం గర్వించాల్సిన విషయం అన్నారు. 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన క్రికెట్, క్యారం, షటిల్ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఐశ్వర్యం హోమ్స్ మధు చేతుల మీదుగా అందించారు. క్యారంలో కర్క రమేష్ (ప్రజా పక్షం), రాజు (నవ తెలంగాణ), ద్వితీయ బహుమతి సుభాష్ మనం-అంజనేయులు, షటిల్ లో శ్రీకాంత్ సిరిగాద ప్రసాద్, చేస్ లో శ్రీకాంత్ టి న్యూస్, క్రికెట్ ఇందూరు 11 జట్టులకు మొదటి బహుమతులు అందజేశారు. అనంతరం ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి, అర్గనైజర్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గోవిందరాజు, కార్యనిర్వాక కార్యదర్శి మండే మోహన్, కోశాధికారి కొర్న సందీప్, కార్యవర్గ సభ్యులు ,నగర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సీఐ స్వప్నకు ఉత్తమ ప్రతిభా పురస్కారం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఎక్సైజ్ సీఐ స్వప్నకు ఉత్తమ ప్రతిభా పురస్కారం లభించింది. ఎక్సైజ్ శాఖ లో నేరాలను అరికట్టడం లో, మాదకద్రవ్యాలు పట్టుకోవడం లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ స్వప్న కు తెలంగాణ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి పంపిన ప్రశంసపత్రాన్ని అందజేయగా ఆదివారం నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ స్వప్నకు అందచేశారు.

## ఫ్యూచర్ లైన్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ నగరం లో ఫ్యూచర్ లైన్ పాఠశాలలో 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు సంబరాలు అంబరాన్ని అంటాయి. పాఠశాల లో విద్యార్థిని విద్యార్థిలకు దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన సమరయోధుల వేషధారణ వేసి విద్యార్థులలో జాతీయభక్తి నింపే విధంగా పిల్లలకు ఆటపాటలతో డాన్సులతో పిల్లలను ఉపాధ్యాయు లను అలరించారు. అనంతరం క్రీడ పోటిలో గెలుపొందిన వారికి బహుమ తుల అందించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రియాంక,స్వప్న,ఉపాధ్యాయులు లావణ్య, గౌతమి,శ్రీ లత,సంధ్య ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ సంవిధాన్ విజయోత్సవాలు





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** భారతీయ సంవిధాన్ విజయోత్సవ్ ఉత్సవాలను భారత రాజ్యాంగం అమలు అయ్యి 75సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ నిజామాబాద్ పట్టణంలోని ఐదవ డివిజన్ బోర్గం(పి) లో పాత గ్రామపంచాయతీ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద సంవిధాన్ విజయోత్సవ్ ఉత్సవాలను భారతీయ సంవిధానం ప్రచారక్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఎస్పీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ సంవిధాన్ ప్రచారక్ దళ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం అయ్యి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఇంటింటా రాజ్యాంగం గుండె గుండెకు రాజ్యాంగం అని నినాదాలు ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ సంవిధాన్ విజయోత్సవ ఉత్సవాలను నిరంతరం జరపాలని పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలు అణిచివేతకు గురవుతున్నారని అదే సందర్భంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సభ చైర్మన్ బాబు రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ కమిటీకి డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ని నియమిస్తూ భారత రాజ్యాంగం ను రచించాలని రాజ్యాంగ కమిటీని ఏర్పాటు చేయడం ద్వారా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ దాదాపు రెండు సంవత్సరాల 11నెలల 11రోజులు కష్టపడి భారత రాజ్యాంగాన్ని రాసి 1949వ సంవత్సరం నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ సభ యందు సమర్పించారు. తద్వారా జనవరి ఒకటి 1950లో భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి దేశంలోని అన్ని వర్గాల ప్రజలు తమ హక్కులను వినియోగించుకుంటున్నారని అలాగే స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ లీడర్లు గుండు బ్రహ్మయ్య, బట్టు కమల,అజినీ నాగమణి పండరి,సురేష్,ప్రతాప్,చిట్టి కృష్ణవేణి,గంగవ్వ, సావిత్రి, సరస్వతి,సాయి,దుర్గాప్రసాద్,తులసి,లక్ష్మి నవనాథ్ గోబిశెట్టి అనిత దశరథం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల ప్రయాణానికి పునాది నిత్య శాఖ

- ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ కార్యవాహ వరంగంటి శ్రీనివాస్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక సంస్థగా పేరుగాంచిన ఆర్ఎస్ఎస్ తన ప్రయాణాన్ని ప్రారంభించింది శాఖ ద్వారానే అని ఆ శాఖనే ఈరోజుకి ఎప్పటికీ ఆర్ఎస్ఎస్ యొక్క ఊపిరి అని ఇందూరు విభాగ్ సహ కార్యవాహ వరంగంటి శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఆదివారం సాయంత్రం కంటేశ్వర్ ఉపనగరంలో జరిగిన శ్రీ నీలకంటేశ్వర ఉద్యోగ ప్రభాస్ శాఖ యొక్క వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ హిందుత్వము ఒక్కటే ప్రపంచ శాంతికి ఆధారమని హిందుత్వం వల్లనే ప్రపంచంలో సౌభ్రాతృత్వం నెలకొల్పబడుతుందని హిందుత్వం తప్ప ఇంకేది వసుదైక కుటుంబ సిద్ధాంతాన్ని ప్రతిపాదించలేదని ఆయన తెలిపారు. మహాకుంభ జరుగుతున్న ప్రస్తుత దృశ్యాలను చూస్తే మనకు హిందూ ధర్మం యొక్క గొప్పతనం అర్థమవుతుందని ప్రపంచంలోని 100కు పైగా దేశాల నుంచి కోట్లాదిమంది పవిత్ర నది స్నానం ఆచరించడం కోసము తరలివస్తున్నారని వారందరి యొక్క విశ్వాసము హిందుత్వమేనని ఆయన తెలిపారు. 100 సంవత్సరాల ఆర్ఎస్ఎస్ ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని నిలబడిందని ఈరోజు ప్రపంచంలోనే సువిశాలమైన వ్యవస్థగా అవతరించిందని తన ప్రయాణం మొత్తము లోకహితం కోసమే తప్ప సంస్థ హితం కోసము అనే ఆలోచన లేకుండా పనిచేసిన ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్ అని ఆయన తెలిపారు. రాబోయే శతాబ్దం హిందూ శతాబ్దమైనని అందుకు ఉదాహరణ ఇప్పుడు యావత్తు ప్రపంచ దేశాలు ఆచరిస్తున్న హిందుత్వ విధానమే అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాకేష్ శర్మ మాట్లాడుతూ సమాజ హితం కోసము నిస్వార్థంగా సేవ చేస్తున్న స్వయం సేవకులు నిజంగా అభినందనీయులని ఒక గొప్ప సంస్థ యొక్కవేదిక మీద కూర్చునే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రౌఢ స్వయం సేవకుల శారీరక విన్యాసాలు ఆకట్టుకున్నాయి, కార్యక్రమంలో నగర ఉపనగర స్థాయి కార్యకర్తలు, స్వయంసేవకుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్
## - ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు,సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. ఈ వేడుకలలో శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి,ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త,డాక్టర్ భూపతి రెడ్డి,అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్,ట్రైనీ కలెక్టర్ సంకేత్,డీ ఎఫ్ ఓ వికాస్ మీనా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్,సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి,వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్,అదనపు డీసీపీ బస్వారెడ్డి,ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**. . . అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాల అందజేత**

ఈ సందర్భంగా జిల్లా అధికారులు,పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. వ్యవసాయ,ఉద్యానవన,జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ,అటవీ,డెయిరీ,పశువైద్య,విద్య,వైద్యం,మహిళా శిశు సంక్షేమం,నీటి పారుదల,మిషన్ భగీరథ,ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. అంతకుముందు ప్రభుత్వం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,ఆహార భద్రత (రేషన్) కార్డులు ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ వ్యవసాయం,హౌసింగ్,ట్రాన్స్ కో,ఆర్టీసీ,వైద్యారోగ్య,రాజీవ్ ఆరోగ్యశ్రీ,రవాణా శాఖ,108,102 అంబులెన్స్ లు,సంచార పశు వైద్యశాల తదితర శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఇందిరమ్మ ఇళ్లు నమూనాతో కూడిన హౌసింగ్ శకటానికి మొదటి బహుమతి దక్కగా,మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తున్న ఆర్టీసీ శకటం ద్వితీయ,వైద్యారోగ్య శాఖ శకటం తృతీయ బహుమతులను దక్కించుకున్నాయి.

**. . . ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ....**

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. కాకతీయ హైస్కూల్,విశ్వ వికాస్,ఆర్.బీ .వీ.ఆర్ .ఆర్,అభ్యాస స్కూల్,విజయ్ హైస్కూల్ తదితర పాఠశాలలకు చెందిన బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని,జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు,జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమోంటోలు,ప్రశంసా పత్రాలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది,స్వాతంత్ర్య సమరయోధులు ,ప్రజలు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో,జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

# సందేశాత్మకంగా సాగిన సాంస్కృతిక కార్యక్రమాలు

## - అభినందించిన అదనపు కలెక్టర్లు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, జనవరి 26: గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్క రించుకుని ఆదివారం రాత్రి న్యూ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా సాగుతూ, ఉల్లాసాన్ని పంచుతూ, సందేశాత్మకంగా సాగాయి. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ లు ముఖ్య అతిథులుగా హాజరవగా, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక కళాకారులు, గురుకుల పాఠశాలల విద్యార్థినులు, ఇతర కళాకారులు ఆష్ట గంగాధర్ నేతృత్వంలో అబ్బురపరిచే ప్రదర్శనలు ఇచ్చారు. సద్గురునాథ్ వినసొంపుగా అన్నమయ్య కీర్తనతో కూడిన వేణుగానంతో ఆకట్టుకున్నారు. కుమారి రిద్ధి ఎంతో కష్టతరమైన శాస్త్రీయ నృత్యాన్ని ఎంతో అలవోకగా ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. చిన్నారి విభశ్రీ మహిళా ఐపీఎస్ అధికారిణిగా సమాజంలోని దుష్ట శక్తుల భరతం పట్టేలా చేసిన నృత్య ప్రదర్శనకు కరతాళ ధ్వనులు మిన్నంటాయి. ప్రభుత్వ ఎస్సీ హాస్టల్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ కు చెందిన బాలికలు ఆలపించిన గేయాలు, నృత్యాలు మంత్రముగ్ధులను చేశాయి. నేటి సమాజంలో అనేకచోట్ల జరుగుతున్న భ్రూణ హత్యలు, మహిళలు, యువతులపై అఘాయిత్యాలు, గృహ హింస, యాసిడ్ దాడులు తదితర సంఘటనలను తమ ప్రదర్శనల ద్వారా కళ్ళకు కట్టినట్టు వివరిస్తూ, వాటిని ఎలా ధైర్యంగా ఎదుర్కోవాలి అనే అంశాలను సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా తెలియపర్చారు. టీ.ఎస్.ఎస్ కళాకారులు చూడచక్కని నాటిక ద్వారా భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటి చెప్పారు. ఇలా, ప్రతి కార్యక్రమం, గేయాలు వేటికవే తన ప్రత్యేకతను చాటుతూ, సందేశాత్మక అంశాల ద్వారా అందరినీ ఆలోచింపజేశాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అనేక విశిష్టతలతో, ప్రతి పౌరుడి హక్కులు, బాధ్యతలను నిర్దేశిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగంలో పొందుపరచబడిన అంశాలను తెలుసుకోవాలని, అప్పుడే తమ హక్కులను కాపాడుకోవచ్చని, అన్యాయం ఎదురైన సందర్భాల్లో న్యాయం పొందవచ్చని సూచించారు. రాజ్యాంగ విలువలను తెలియజేస్తూ చిన్నారులు చేసిన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయని అన్నారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన కళాకారులు, చిన్నారులను అభినందిస్తూ మెమోంటోలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీఐఈఓ రవికుమార్, డీపీఆర్ఓ పద్మశ్రీ, సమాచార శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ ఉమేష్ చంద్ర, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం, వివిధ శాఖల అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.















# రాష్ట్రంలో తుగ్లక్ పాలన కొనసాగుతుంది

## ... బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ తుగ్లక్ పాలన కొనసాగుతుందని బీఆర్ఎస్ జీవన్ రెడ్డి ఆరోపించారు. ప్రజలను వంచించడం,మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ నైజం గా మారిందన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రోజు నాలుగు పథకాలను ప్రారంభిస్తామని చెప్పి మాట తప్పిన కాంగ్రెస్ కు ప్రజలు నిలదీయాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ స్వగ్రామంలోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఒక్కటైనా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ప్రజలచే నిరూపిస్తే ముక్కు నేలకు రాసుకొని,రాజకీయ సన్యాసం చేస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దేవుళ్ళ మీద ఒట్లు కనిపించే వారి పైన తిట్లు తప్ప ఏది చేతకాదని జీవన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభలు అట్టర్ ఫ్లాప్ కావడంతో కాంగ్రెస్ నాయకులు తలలు పట్టుకున్నారని ఆయన అన్నారు. అందరికీ ప్రభుత్వ పథకాలు ఇస్తామని చెప్పి తప్పించుకున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో నగర మేయర్ నీతూ కిరణ్,మాజీ నూడా ఛైర్మన్ చామకూర ప్రభాకర్ రెడ్డి,తెలంగాణ శంకర్,సత్యపాల్,మహిళా నాయకురాలు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. శివ ప్రసాద్ జాతీయ జండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. బీ. వీ. నాగమోహన్, వైస్ ప్రిన్సిపాల్ డా. జలగం తిరుపతి రావు,?ఏఓ మదుసూదన్,సూపరింటెండెంట్ పెద్దోళ్ల నాగరాజు,గంగాధర్,సిబ్బంది గోవింద్,సాయిబాబా,రవిచంద్ర,గాయత్రి,జ్యోతి,రంజిత్ పాల్గొన్నారు.

# కోటగల్లి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** 76వ గణతంత్ర దినోత్సవం కార్యక్రమాలు జిపిఎస్ కోటగల్లి పాఠశాల లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన విద్యార్థుల విచిత్ర వేషధారణ నృత్యాలు విద్యార్థుల ఉపన్యాసాలు పాడిన పాటలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అంతకుముందు ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్ ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు దయానంద్, సవిత, సౌందర్య, మమత, ము కుంద్, సంతోష్, నందిని, స్రవంతి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.